# మడత పేచీ

పురాణం సుబ్రహ్మణ్య శర్మ

విజయదశమికి ముందురోజున —

సాక్షాత్తూ మహాలక్ష్మి సమానురాలైన అత్తగారితో తగాలాడి ఈ సృష్టిలో శివరామారావు ఒకూడదని పరిచేసిన వాడయ్యాడు. ఉగూ ర్థమే కాదు అన్నం తిననని భీష్మించుక్కూర్చొని ఆ మహాయిల్లాలియొక్క అత్యంత సున్నితమైన మానసిక భాగాన్ని గాయపర్చాడు

ఆవిడ మనస్సునొవ్వటంతో ఆగిందా? సరే - అంతటితో ఆగితే యికలేనిదేముంది?

ఓ బండీ పిల్చుగొచ్చి గుమ్మం ఎదురుగుండా ఆపాడు, అందులోకెక్కి కూర్చుంటే ఆ బండి స్టేషను దగ్గర దిగవిడుస్తుందనికూడా నచ్చజెప్పి మరీ బలాత్కరించాడు సుగుణను ఆ ఎదహారేళ్లకూడా యింకా నిండని బాలాకుమార్తెను.

'ఇదిమరీ పచ్చికలిగావుంది. ఇటువంటి ఘోర ప్రమాదం యీకుటుంబచరిత్రలో ఎన్నడూ జరిగి వుండలేదు,' అని వాపోయింది సుగుణతల్లి.

కలకంఠి కంట కన్నీరొలికింది యిదేమి ప్రారబ్ధం కార్యంగాని పిల్లనెట్లా తీసుకుపోతావు నవబేనా అంటూ.

ఇదే కలికాలపు పరమ రహస్య మంటాడు ఘటికుడైన శివరామారావు.

ఆ సుకుమారికి భర్తమీద యింకా పూర్తిగా రక్తిగాని భక్తిగాని ఏర్పడకముందు యిటువంటి ఘోరసంఘటన వలన మనస్సుకి విరక్తితోచి పడకటింట్లో అత్యంత ఘోరప్రమాదకర పరిస్థితులకు దారీయవచ్చని ఓమూలనుంచి మానసిక శాస్త్ర వేత్తలు డోలు మెళ్లోగట్టుకున్నట్లు బజాయిస్తున్నారాయె!

అత్తగారి మాటకాదు. రంగురంగు బొమ్మల్తో త్రివర్ణ ముఖచిత్రాల్తో ప్రసిద్ధవైద్యుల సలహాలతో వెలువడే నిజ్ఞానమట్లా గొంతెత్తు కరుస్తూంటే మానసిక శాస్త్రాన్ని తుంగలో త్రొక్కమంటాడేం కర్మ!

శివరామారావు మాటల్లా వుంచండి

ఆ అమ్మాయి మట్టుకా అమ్మాయి కిదంతా తమాషాగావుంది మధ్య మధ్యన తనభర్త ప్రజ్ఞకు రణపెంకెతనానికి లోలోపల నవ్వుకుని మరీఆనందిస్తోంది.

ఐతే అసలేం జరిగింది? శివరామారావు ఏంకోరాడు?

అల్లుడనబడే త్రయాక్షర జీవి కోరే ఎటువంటి గొంతెమ్మ కోర్కెనైనా చిటికలో గ్రహించి యిట్టే తీర్చగలనేర్పు యీ సృష్టిలో అనాలుగక్షరాల అత్తగారనే మనిషిగ్గనుక పెట్టి వుండకపోయినటులయితే ఆ దిక్కుమాలిన బ్రహ్మ చేతలన్నీ పాడైన చేతలని చచ్చినట్టు వప్పుగోవలసి వచ్చేది. జీవితంలో ఓమాటు అత్తగారు కావటంతో కూతుర్ని అయ్యచేతుల్లో పెట్టడంతో ఎక్కడ్నుంచి వచ్చిపడుతుందో ఆ నేర్పు?

అందుకనే ఆ సొంపంతా 'అత్తగారిల్లు' అంటూన్నప్పుడే వొలుకుతుందిగాని మావగారిల్లంటూన్నప్పుడు రాకపోగా శ్రీకృష్ణ జన్మస్థానమనే అర్థమిస్తుంది. కూతుర్ని కనిపెంచి అప్పగించ

టంలో యిరువురిదీ సమాన బాధ్యతే ఐనప్పటికీ యీ అల్లుడనేవాడి మనస్సులో పీటముడి వేసుకపోయిన భావాలకు సంచలనం కలిగించి ఫలోన్ముఖంచెయ్యగలశక్తి ఎక్కడా మావగారనే వ్యక్తికి లేదు.

పాపమతను యింట్లో తెమ్మని స్థిరమాయించి నంతమటుకు మర్యాదగా తెచ్చివప్పగిస్తూండక పోతే అతగాడి ఆ బోరు దక్కదాయింట్లో అట్లా మర్యాదగా గడుపుకు పోతున్నా యితనొచ్చాక అతని ముఖమింక ఎవ్వరూ చూడరు. అట్లా చూడకపోయేసరికి కనీసమతని నిత్యకాలకృత్యావసారలకు సైతంతోడ్పడక పోయేసరికి ఆ మానవుడికి తలప్రాణం తోకవరకూ వస్తుంది.

అతనంతట తనే యిదేమని నోరుతెరుచుకడిగినట్లాయెనా ఆయిల్లాలు 'చిర్రు బుస్సు' మంటుంది, అట్లా కసురుకున్నప్పటికీ ఆ మగప్రాణి అజ్ఞానాంధకారంలో కొట్టు మిట్టాడుతూ సంపాదించేవాణ్ణిగదా అనే అహంకారంతో యివతలింట్లో అలుడున్నాడన్న జ్ఞానమన్నా లేకుండా సంగతి సందర్భాలు తెలుసుకోలేనివాడై ఏకాస్త చిరాకుపడటంగాని నోటమాట జారటంకాని జరిగిందంటే యిహ ఆ యిల్లాలు వ్యాఖ్యానానికి దిగుతుంది.

"ఈ మనిషి ఎప్పుడూ యింతే యింట్లో వాళ్లు ఎంత కాళ్లు చేతులూ విరగ్గొట్టుకుంటూన్నా పని పాటల్లో పడిచస్తున్నారన్న యిదైనా లేకుండా సందట్లో యథావిధిగా అన్నీ సాగాలని కూర్చుంటారు. అవతల తనొచ్చాడా ఏదో యింత తేచి సమర్యాదచేసి పంపాలా? రేపుమీ అత్తగారుయే పిండివంటలు చేసిపెట్టిందని ఎవరైనా అడిగితే (అక్కడికీ విషయమే పనిగట్టుకుని నలుగురూ చర్చించబోయేట్టు.) మళ్లీ కాఫీలు టీలు ఫలహారాలు ఒక్కనిముషం వెన్నువాల్చుకోం లేదంటే ఎంతవొట్టు పడితే అంతవొట్టు నమ్మండి పిన్నిగారూ....వట్టిరోజులలోనే అది ఆమాత్రం. ఇప్పుడిహ దాని మొగుడంటూ వచ్చాక అదేంపని చేస్తుంది. తుర్ర నాగమ్మ? ఇక్కడ పూచికపుల్ల తీసి అక్కడపెట్టేవారు లేరు" అని భర్తకేసి తిరిగి 'అట్లానూస్తూ మిడిగుడ్లేసుకు నిలబడకపోతే అరగ్గరున చేతితో మగవాడుగదా ఎంతసేపు నాలుగు చేదలు లాగిపారేస్తే గంగాళం నిండుతుందా'.... అంటూ సన్నాయి నొక్కులు నొక్కే సరికి మావకు నంటికి కారం పూసినట్లుకాగా తనో మాట జారాడా 'హువ్వుఁ' అనిక్షణకాలం నోటితో వాయుస్తంభన చేసి చిత్రమైన ధ్వనితెప్పించి 'అవతలకెళుతున్నాడు. వింటే బాగుండదు మన భాగవతం ఎప్పుడూ ఉండేదేగా మీతో ఖర్మ!' అంటూ నోరు నొక్కేస్తుంది

అతగాడు యీ త్రయాక్షరజీవి వున్నంత కాలం నోరెత్తి ఎవర్నీ పల్లెత్తు మాట అనేందుకు వీలులేదు.

ఒహ వేళ మావగారి మల్లు పంచెలన్నీ అవసరంవస్తే రోజుకు ఓటి రెండు చొప్పున అల్లుడు కట్టి సింగారించినా నోరు మూసుగుని పడివుండాల్సిందే. తద్భిన్నంగా సణుగుడు వినిపించిందో ఆతెలివి తక్కువతనానికి ఆవిడ కళ్లూ ముక్కూ పెద్దవిచేసి 'రామ రామ ఎంత ప్రారబ్ధమొచ్చి పడిందండీ - మీకూ మీ పెద్దలకు అనేకవేల నమస్కారాలు మర్యాద దక్కించండి' అంటూపళ్లు పట పట పిండేస్తుంది.

## 2

కనుక యీ చతురం బోధిపరీత భావలయంలో ఏ యితర తెలివితక్కువ అల్లుడైనా పండుగలకని వచ్చి మావగారితోనైనా తగూలాడవచ్చుగాని వాడుబుద్ధి పొరబాటున గూడా ఆఖరికి కల్లోనన్నా అత్తగారితో విరోధానికిదిగాడా వాణ్ణి శుద్ధ తెలివితక్కువ వాజమ్మక్రింద కట్టెయ్యొచ్చు. ఎందువల్లనంటే యిక వాడికా యింట్లో పుట్టగతులుండవు.

అందులో పండగల కంటూ వచ్చి అటువంటప్పుడా అత్తగారితో తగూలడ్డం? ఇంతకీ శివరామారావు ఏంకానాలన్నాడు. రోల్సురాయికారా? రోజువుడ్ పర్నిచరా?

గ్లాసుడు మంచినీళ్లు కావాలన్నాడు.

అంటుకున్నాయి దాన్తో కొంపలు.

అస్పలతను ఎప్పుడు కావాలన్నాడు? అక్కడే అల్లుడి గుత్తాన్ని అత్త ఎత్తేసి ఆట కట్టించింది. మంచినీళ్లు కావాలనడమేమిటి ఆ పెద్ద పేచీకి దారితీయడమేమిటి అని ఆశ్చర్యంకలగచ్చు ఏ ఖ్జీ చెటు ఎంతచిన్న విత్తనంలోంచి వచ్చిందని మీ వూహ!

మొదట ఆట సినీమా చూసి యింటి కొచ్చాక పడుకొనబోతూ మంచినీళ్లు కావాలన్నాడు

ఏ రంభై తేనే కావలింత ప్రధానమైనప్పుడు ఆ మంచినీళ్లు ఎవరు తెచ్చి యిస్తే ఏం పుట్టి మునిగింది? కాని సుగుణే తెచ్చి యివ్వాలని అతని వుద్దేశం. కుర్రతనమంటే అదే అక్కడే ఆ పట్టుదలలోనేవుంది.

ఆ సమయానికి సుగుణప నిద్రపోతోనో గనక వున్నటులయితే కథ యింత రక్తి కట్టేది కాదు.

ఆ పిల్ల ఖదేరావులా మేలుకొని చిత్ర వార పత్రికలోని విచిత్రాలన్నీ చూస్తోంది. ఈ అమ్మాయి కూర్చుని బుద్ధిమంతురాలులా చదువుకుంటూం డటం ఆ అబ్బాయి చూసేషున్నాడు.

ఇండియన్ స్టాండర్డ్ టైము పదీ పది నిము షాలకు శివరామారావు దాహమవుతోందన్నాడు. తనచెవుల్తో తనే గడియారం పది బజాయించిన శబ్దంకూడా వింది. ఆ మహా ఝల్లాలు

ఈ శుప్రశేషిణ భర్తనుండి పిలుపురాగానే పవిట సులువుకని పత్రికను మూలకు గిరాటువేసి లేవబోయింది ఆ తల్లి కళ్లెర్రచేసి ఉరిమింది. ఉరిమటమైతే జరిగిందికాని చప్పుడుమాత్రం కాలేదు.

సుగుణ తల్లి ఉద్దేశ్యం యీ మంచినీళ్ల నెపం మీద శివరామారావు కార్యంగాని పిల్లతో ఎదో గన్ పౌడరుపాటు అల్లబోతున్నాడని. ఆ ఎత్తు గ్రహించే మోడై వంగనిది మ్రానై వంగుతుందా అనేవూహతో ముందు జాగ్రత్త పట్టింది.

'టట్ వీల్లేదు ఇంతరాత్రప్పుడు నువ్వుమంచి నీళ్లు పట్టుగెళ్లి సుతరామూ యివ్వడానికి నేవప్పు గోను' అని గ్లాసు చేతిలోంచి లాక్కుని తనేవెళ్లి అతని కెదురుగా కనబడేలా గడపమీదుంచి తిన్నగా తిరిగి రాచపుండుమీద కారంలా "ప్రొద్దు పోయింది యిక పడుకోనాయనా. తెల్లారి పండగ తలంటుకోవాలి కూడాను" అంది దొంగ నవ్వు తెప్పించుగుంటూ ఇంతకు మిసహాయించి ఏమీ జరిగినట్టులేదు. కాని శివరామారావు రేపు పెద్ద పండగనగా ఉదయాన్నే సుగుణ రెక్కపుచ్చుకుని "ఎక్కు నువ్వు ముందర బండీ ఎక్కవే భామా." అన్నాడు ఆ అమ్మాయి యిటూఅటూ చెప్పకుండా కొంతసేపు మొగుడి వెనాక్కాల కొంతసేపు తల్లి వెనక్కాల తిరిగింది.

## 3

సుగుణ విషయంలో శివరామారావు యీవిధంగా తొందరపడ్డం చూడ్డానికి కూడా ఏమీబాగా లేదు ఎంత చెడ్డా అలుడు, అల్లుడు తాడి అనేసరికి నం తాడిచెట్టుకూడా నిటాగ్గా నిల్చుంటుందిట. అటువంటప్పుడు అతను ఎందుకో కాస్తకోపం తెచ్చుగున్నాడు.

అల్లుడి కోక్కసంవస్తే అది గంగా కూల కప పెళ్ళకభంగులు- శివరామారావు మొదట్నుంచీ రాజ్యాంగపు పెత్తుల్లో రాజగోపాలాచార్యులవారి సన్నా అందెవేపినచేయి.

ఎల్లానో క్రొత్తదనంలోనే పెండ్లికూతిరిదగ్గర చనువు సంపాదించుకుని ఆ అమ్మాయికన్న భిడియాని తనంతేగల భయాన్ని మొదలంటా పోగొట్టాడు వీళ్లిద్దరూ పెండ్లి అయిన నాల్గుమాసాల యివతల్నుంచీ ప్రణయ లేఖలు వ్రాసుగుంటూనే వున్నారు. ఈ ఉత్తరాలు వ్రాయటమనేది మహా గొప్పవిద్య. అద్దంలో నీడచూసుగోవటం లాటిది. ఇదికాస్తా ఆ అమ్మాయికి నేర్పి మరీ వదిలాడు

ఈ ఉత్తరాల్ని అరికట్ట చేసిన యత్నాలన్నీ మహమ్మదు గోరీ దండయాత్రలైనై. ఆఖరికి నీకు కవరుకొనటానికి డబ్బు లివ్వమని నీ తాత గారి సొమ్ము యిక్కడేమీ లేదని సుగుణను బెదిరించి మానిపించాలని చూసారు ఆ అమ్మాయి భర్తనడిగి కవర్లు తెప్పించుగుని ప్రణయ లేఖలు వ్రాస్తూనేవుందికాని మానలేదు ఎవరూ అరికట్ట లేని యీ ఉత్తరాల గొడవలో సుగుణ తల్లి యిలా అంది. "ఇటు మా యింట్లో మూడు తరాలోనూ అటు వాళ్లింల్లో ఏతరంలోనూ ఎటు చూచినా ఆడపిల్లలు మొగుళ్లకు ఉత్తరాలు వ్రాయటమనే దురల్వాటు లేనేలేదు. దీనిసిగ్గు చిమడ; నేటికాలానికి దీనికే మొగుడంటూ దొరికాడు కామోసు" అని.

ఈసూటి పోటీ మాటలిట్లా సాగుతూండగానే పండగలకు రమ్మని తల్లితండ్రిచేత ఫర్మానా వ్రాయించింది. అది అట్లా వుండగా అవ్యక్తి వస్తాడో రాడో అన్న భయంతో సుగుణ మరో గడుసుపనిచేసింది.

బావా' చాలారోజులైంది మిమ్మల్ని చూసి. మళ్ళీ చూడాలనివుంది. మానాన్న దసరాకు రమ్మన మని వ్రాశారు. మీరుయింకా మూడు రోజులు ముందుగా వస్తే నాకూతృప్తి ఒక్కమాటు పీలు చేసుకుని రారాదా—మాఅమ్మా వాళ్లూ, ఏమన్నా లెక్కచెయ్యను. నేనస్తమానూ మీవెంటే సూదిలో దారంలా వుంటాను. మీదగ్గరే కూర్చొని మీతో మాట్లాడుతాను. ఇదివరకు మీరు పిలిస్తే దగ్గరకు వచ్చేదాన్ని కాను. అప్పుడునాకు సిగ్గు. అదీగాక మాయింట్లో దెప్పుతారు. ఏమీ అనుకోకండి.

మిముగాంచి ముగ్ధనై నిల్చుటేకాని
చేతులారగసేవ చేయనేలేదు
మిమూర్తిమనసులో ఎంచుటేగాని
కన్నులారగమిమ్ము గాంచనేలేదు,

మీకోసం కండ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తుంటాను, ఏంబావా! వస్తారుగదూ, మీచరణదాసి 'సు గు ణ' అని స్వయంగా ఉత్తరం వ్రాసి మరీ రప్పించుగుంది

# 4

అటువంటప్పుడు అతను అర్ధరాత్రివేళ అర కప్పు చల్లటి ప్రియురాలిచేతి మంచినీళ్లుత్రాగి హాయిగా నిద్రపోదామనుకుంటే అందుకు పానకంలో పుడకలా అత్తగారు అడ్డువచ్చి వారిస్తే అది అతడికెంత బాధావహం?

ఆఖరికి మంచినీళ్లుయివ్వటానికి నోచుకోలేదు గదా అని ఆ అమ్మాయి ఎంత నిరుత్సాహ పడుతుంది? ఏదో చూసీ చూడనట్టుగా సరిపెట్టుగో వాలగాని అన్నీ పూర్వకాలంలోకి మల్లేతూ చ తప్పకుండా సాగించాలంటే అంత నిర్మొహమాటమైతే ఎట్లా? ఇటువంటి నిర్మొహ మాటాలుండవనే పేనరికాలు చేసుగునేది ఏదో ఉడుకు నెత్తురు వాళ్ళుతంటాలు వాళ్లు పడతారని కళ్లు మూసుగోకుండా శుద్ధశాస్త్రోక్తంగా వ్యవహరించటంవల్ల - అపార్థాలంగర్ల చెయ్యబోతే అది కాస్తా కోతిఅయి వూరుకుంది

సుగుణ కింతవరకూ తెలియనుగాని సుగుణ తల్లి ఓఆఘాయిత్యంపని చేసింది.

దాన్తో అతను నొచ్చుగున్నాడు కూడాను

నొచ్చుగుని అగ్గిమీదిగుగ్గిలంలా కాగిపోయాడు

ఈమంచినీళ్ల గొడవ అట్లా వుండండి.

అసలతను అత్తవారింటి కొచ్చిన మొదటి రాత్రి ఏపేచీలేకుండా సుఖంగా రాత్రిపడుకొని ఉదయాన్నే లేచాడు.

పగలు ఏదో అల్లుడికి అత్తవారింట్లో గడచి పోయినట్లే గడిచిపోయింది. ఇహ ఎటొచ్చీ రాత్రివూటే గట్టిచిక్కు తెచ్చిపెట్టింది. మంచినీళ్ల కావాలనీ, పెపడకావాలనీ వక్కపొడి పనికిరాదు పలుకులు కావాలనీ, సున్నంకావాలనీ దేని కోదానికి అసిల్లను గడులు దూకిస్తూనే వున్నాడు ఆదిన్నరవరకూ,

అట్లా వాళ్ళిద్దరూ వుండగా కంట్రోలు చెయ్య లేక నానాశతమతమౌతున్నది సుగుణతల్లి.

తీరాపిలిస్తే పలక్కపోతే శివరామారావుకేం కోపం వస్తుందోనని యివతల తల్లి పటపటాపళ్లు పిండుతూన్నా లెక్కచెయ్యకుండా అటూయిటూ తచ్చాడుతూనేవుంది సుగుణ.

హఠాత్తుగా సుగుణను 'లాకప్పు' లో వుంచి కదలవద్దంది తల్లి. అప్పటికందరూ ప్రక్కలేసుగున్నారు.

'సరేః ఆడపిల్ల ధైర్యం చెయ్యలేదుగదా—' అని ఆవిడగారు మెదలకుండా వూరుకుంటే సరిపోయేది. కాని ఆమెకాక్షణంలోనే అతితెలివితేటలు గలిగాయి. 'వీళ్లువెళ్లానూ తుంటర్లు. ఆపిల్లవాడువచ్చి సుగుణను తట్టినా తామంతా మొద్దు ద్రపోతారు గనుక వాళ్లు చక్కాలేచి చక్కర్లు కొట్టియ్యగల్రు' అని వూహించినదై భర్తను చేతితో తట్టి లేపింది.

'ఏమిటేః వూరిఖేనూ' అని ఆయన విసుగ్గుంటూ లేచికూర్చున్నాడు విధిలేక.

'అహా. ఏమీలేదు ముందుజాగ్రత్త యిహ ఎందుకైనా మంచిదని'

దీపం చేతికర్రాకోసంటేస్తూ 'తలుపులు వేసున్నాయే. దొడ్డీ అదీ చూడమనా నీవుద్దేశ్యం' అని దీపంవత్తి పెద్దది చేయబోయాడు.

'అదికాదండీ, అబ్బ! కొంచెం నెమ్మదిగా మాట్లాడుదురూ మీకు పుణ్యముంటుంది. అవతలతను వింటేబాగోదు'

వీళ్ళు యిట్లా మాట్లాడుకుంటూండగానే సుగుణ గాఢనిద్రపోయింది, సుగుణతల్లి కొంచెం గొంతు తగ్గించి—

'మీరువెళ్ళి మీప్రక్క అగుమ్మానికడ్డంగా వేసుకోండి, నేనుచెబుతున్నాను ఎందుకైనా మంచిది వినండి.' అంటూ శివరామారావు గది గుమ్మంవైపు చూపించింది.

తనభార్య వుద్దేశ్యం గ్రహించినవాడై 'ఔరా!' అని ధిక్కరిస్తూ నీ అనుమానం తలగడిగివట్లే వుంది. నువ్వుముందు కళ్లుమూసుగు పడుకో. ఎవళ్ళగొడవ వాళ్ళది' అని విసుక్కున్నాడు.

ఆయనపాటిబుద్ధి ఆవిడకులేదు. ఒహొకప్పుడు ఆడవాళ్లు ఎందుకు వచ్చి మొండిఘటాలుగా మారి మొరాయించి ఎదురుతిరిగి దైనందిన జీవితంలో కల్లోలాల్ని ఏరికోరి నెత్తిన వేసుగుంటూ వుంటారో ఆ పెంకెతనాల్ని ఏమనాలో ఎట్లావాళ్లని ఓదారికి తీసుకురావాలో ఆదంతా అయోమయమనిపిస్తుంది. మగప్రాణాలకు అందులో ముఖ్యంగా మొగుళ్లని పిలువబడేవారికి.

తరువాత ఆవిడకు కన్నుపొడుచుకున్నా నిద్ర పుట్టలేదు. శివరామారావు వస్తూన్నట్లు - వచ్చి సుగుణ భుజంమీదచెయ్యివేసి మృదువుగాతట్టి మెలకువ తెప్పించినట్లు చక్కగా ఆ అమ్మాయి అతడి చేతి నాసరాగా తీసుకుని లేచినట్లు వాళ్ళిద్దరూ చెట్టాపట్టాలు వేసుగుని గదిలోకి వెడ్తూన్నట్లు వెళ్ళిపెడీల్మని గడియ వేసుకున్నచప్పుడు ఆపైని కిలకిలా నవ్వులూ అన్నీతన కళ్ళముందు జరిగిపోతూన్నట్టే తోచింది.

సుగుణతల్లి యిలా తీర్మానించుకుంది.

'ఇటువంటి అవకతవక పన్లు యీవంశంలో యెన్నడూ ఇదివరకు జరిగివుండలేదు. ఇదివరకు జరగనిది ఇప్పుడు మట్టుకెందుకు జరగనివ్వాలి?'

అందుకని తనేవెళ్లి గుమ్మానికడ్డంగా చాప పర్చుకుని పరుందా మనుకొంది. ఐనప్పటికీ ఆపిల్లవాడు దూసుకుపోయే అవకాశాలున్నట్టు ఆమెకు మరో అనుమానం తట్టింది

అప్పుడు వెంటనే ఓవుపాయం స్ఫురించింది - సమయానికిలేని బాకా చంకనాకినా.

వెళ్లి శివరామారావు పడుకున్న గదికీవల గొళ్లెంపెట్టి వచ్చిగాని కన్నుమూయ లేక

పోయింది. ఆవిడకు కొండంతబరువు దింఛిన ట్లైంది మనస్సులో.

ఈఅత్తగారు ఇటు విగ్రకరిగిన మరుక్షణమే శివరామారావు వాకిట్లోకి లేచాడు కానితలుపు కవతల గొళ్లెంవేసి ఉండటంచేత ఎవర్నైనా లేపు దామన్నా చిన్నతనమవి పించింది ఆలోచిస్తూ పరున్నాడు. కునుకు రాలేదు. సుగుణేమన్నా బావతో వరాచికాలకు చేసిందేమోనవి ఉదయాన్నే అడిగిచూశాడు కాఫీలవేళ. "ఛ్ఛ" అదికాదు

దానికి తిలకాష్ట మహిషబంధ మంత గ్రంధ ముందాయె ఇదివిని సుగుణ కళ్లనీళ్లకూడా పెట్టుకుంది.

"బావా! మీకునేను దొంగను - నాకుమీరుదొంగ లుగా ఈదొంగబ్రతుకు ఎన్నాళ్లు?" అని వాపోయింది -

శివరామారావు ఎవర్నీ క్షమించ దల్చుకోలేదు దులిపేశాడు - తగినకారణమూ వుందిగా.

"నేనేమీదొంగను కాను. పరాయివాళ్ళనికాను ఒకవేళ నేనుకోరినా కోరబడినవస్తువు పరాయి కాదు - అదికరతలామలకం - దీనికింత అవమానమా? నేనువస్తే మీరిన్ని ఎయిర్‌రైడ్ ప్రికాషన్సు తీసుకోవాల్సివస్తే అసలు పండుగలంటూ నన్నెందుకు రప్పించారు. ఒక్కడిన్నీ విగ్రపోవిచ్చి బయట గొళ్లెం పెడుతారు? ఇంటికికూడా నిప్పంటించాల్సింది. ఇదేనా మీఇంటి మర్యాద.

ఈ ముక్కలు వసారా ఊడ్చుతున్న అత్తగారి కర్ణపుటాలను కూడా ఛేధించాయి.

## 5

ఇది జరిగిన మర్నాడు అంటేయిక రేపు విజయదశమి అనగా ఒకరోజు ముందు మంచినీళ్ల గ్లాసు వృత్తాంతం [illegible] సరిగా అరోజు పుదయమే -

మహాలక్ష్మి సమానురాలైన అత్తగారితో అతను మడత పేచీకి దిగక తప్పిందికాదు.

సహసా విదతన క్రియా మవివేక, పరమాపదాంపద మంటున్నారు కొందరు.

సుగుణకు నాలుగు గుడ్డలూ చూసుకోవటావి కన్నా తీరుబడి లేదు సుగుణ తల్లి ఏడవడానికి తప్ప మరొకందుకు తీరుబడే వున్నట్టు కనిపించటం లేదు. ఆవిడ శివరామారావు దుర్మార్గానికి - 'నాయనా నీకో కూతురుట్టి దాన్నిమొగుడు దాన్ని కార్యంగాకూడా లేవదీసుకుబోతే అప్పటి దాకా బ్రతికివుండాలి. ఆఘట్టం చూడాలనివుంది' అంది తనఅక్కసు దీరేలా 'ఈవిడ తిట్ట వలసిన తిట్టే తిట్టిందిగదా అని శివరామారావు మనస్సులో సంతోషించాడు.

శివరామారావు— 'ముందు ముందు పెళ్లిళ్ల కార్యాలు ఏమీ వుండవండి. పిల్లలుమాత్రం కలుగుతూంటారు, వాళ్ళనికూడా ప్రభుత్వమే పోషిస్తుంది. మనకు పేచీపూచీ లుండవు. సర్వం బహు తేలిక' అని పుల్లవిరుపుడుగా అన్నాడు.

శివరామారావు నిర్మోహమాటానికి సుగుణ తెల్లబోయింది.

శివరామారావు ఎట్లానూ తనమాట కాతరీ చెయ్యడని తెలుసు. వరుణాస్త్ర ప్రయోగం మినహాయించి ఆవిడ ఏమీ చేయలేక పోతున్నది

ఉపాయాలు శతకోటి దరిద్రాలు అనంతకోటి లాగుంది, ఇరుగుపొరుగు వాళ్లుకూడా ఒకరివెంటొకరి చొప్పున వచ్చిచూసి సుగుణతల్లిని పరామర్శించి పోతున్నారు,

కొంద రనుభవజ్ఞులు "పిడ్పి ఏ ప్రయె జనం ఒకరిపిల్ల ఐనప్పుడు ఎప్పుడూ యింతే" అని ఓదార్చారు.

"మగనిమీటట తనకెంత మక్కువున్న అదు పుట్టువు పట్టిం కానవడును" అన్నాడు. లేపదీసుక పోబడిన సుభద్రకూడా తన్ను అత్తింట్లో వదలి పుట్టినింటివారు తిరిగి బలరాముడి రాజధానికి తిరిగిపోవడం చూచి చింతిల్లినప్పుడు చేమకూరాయన. సుగుణ, సుభద్రకు మల్లేనే విచారించింది కొద్దిగా.

ఇంట్లో యింతగొడువ జరుగుతున్నా తనవిప్పు కానట్టూరుకున్నాడు సుగుణతండ్రి ఇంట్లో వుండకుండా ఉదయాన్న వూళ్లో పనంటూ లేచి పోయాడు. దెయ్యంబట్టిన వాళ్ళకు చెప్పినట్టు ఎవరో అన్నారు "అల్లుడికేదన్నా యిస్తానని మొక్కుకోండి మీ అమ్మాయిని వదిలిపెట్టి మరి పోతాడు" అని

"వారిజాక్షులందు వైవాహికములందు ప్రాణ విత్తమాన భంగమందు" అని శుక్రనీతిగా!

ఆ అత్తగారు కళ్ళు, ముక్కూ తుడుచు కొంటూ "నాయనా మీకు బట్టలకోసం ఆయన్ను వూళ్లోకి పంపాను, వసారాలో కొంచెం ఆగు. ఓపికబట్టు' అని లౌక్యంగా ఆడేసింది ఓ అసత్యాన్ని.

ఇది శివరామారావు గ్రహించక పోలేదు

అత్తగారు చిక్కడ్డది. ఈ పదతలోనే ఉక్కిరిబిక్కిరి చెయ్యాలి అని ఉద్దేశించి బండివాడ్ని త్రిప్పగొట్టాడు "సరే అట్లాగే ఆగుతాను. త్వరగా కబురుచేసి తెప్పించండి" అని

గుళ్ళో లింగం మ్రింగే వారొకరైతే గుడి మ్రింగేవారొకరాయె

ఈ బెడదలో చిక్కడ్డ అత్తగారు లబోదిబో మంటూ పనివాళ్ళను వూరిమీదకు పంపింది, "మొగుడ్ని యీవాళ్ళకి ఏహోటల్లోనన్నా భోంచేసి ఎక్కడన్నా వుండమనీ సాయంత్రమయ్యేదాకా యింటికి రావద్దనిన్నీ.

పన్నెండు కొట్టేవరకూ చూసాడు శివరామారావు. నంగనాచి వంగములులా అంటించింది సుగుణ "లేవండి అమ్మ భోజనానికి లెమ్మంటోంది." అని.

"మావయ్యతో భోంచేస్తానని చెప్పు" కటువుగా అన్నాడు

"సరే! నాన్నతో తింటానన్నారమ్మా" అంది వెళ్ళి తల్లితో.

"ఆయన తర్వాతవస్తారు మీరు ముందుకూర్చుంటురుగాని రమ్మనమని చెప్పు." అంది తల్లి మంచి పొడుపుగా.

"మానాన్న తర్వాత వస్తాడు. మనిద్దరికీ వడ్డిస్తుందట. రండి" అని నసిగింది.

అత్తగారి చదరంగపు ఎత్తులు పసిగట్టాడు శివరామారావు.

"ఓహో! మనమిద్దరం కూర్చొని భోంచెయ్యాలేం పాపం! గడికివతల యధాప్రకారం గొళ్ళెంపెట్టి కిటికీలోంచి అన్నం అందిస్తే మంచంమీద పెట్టుకొని తింటానన్నానని చెప్పు" అని తలుపు ఓరగా మూసివేసి

సుగుణకిప్పుడర్థమయింది తనభర్త అలుగుతున్నాడని ముభావంగా ముఖం ముడుతుకొంది. తల్లి "ఏమే—" అని ఓ కేక పెట్టింది అది పొలికేక, ఆవిడ అల్లునిమీద కోపం కూతురిమీద దులిపేలాగుంది.

"పోనీ నువ్వన్నా రారాదటే .." అని స్వరం కుంచించి "ఏం ప్రాణం కొరికేస్తున్నారమ్మా—" అని తనలోతను అనుకుంది.

"ఊహూ" అనేసి వసారాలోకిపోయి చాప పరుచుకుని ఒత్తిగిలి పడుంది, గుండెలమీద పత్రిక పుటలు గాలికెగురుతున్నాయి.

ఇప్పుడు గదిలో అల్లుడు, వసారాలో కూతురు యింట్లో అత్త ముగ్గురూ ప్రాణావారం పడ్డారు పండుగ పూటా.

వసారాలో పడుకున్న సుగుణ "అమ్మా! కాళ్ళు లాక్కొస్తున్నాయే—" అంటూ మూలిగింది.

"ఇంకా యింతింత గచ్చకాయంత తింటూ వుండు నీయీటి చద్దన్నం మానుకుంటే పనీపాటా చేసుకోవల్సినదానివి కాళ్ళు వ్రేలాడేసుకుంటూ నిన్ను కూర్చోబెట్టి ఎవరు చేస్తారే—అక్కడ."

సుగుణ "నాయీటికి మవ్వేలాగుందేదానివే అమ్మా!" అంటూ అసలు విషయం మానేసి అడిగింది

"ఎల్లా వుండేదాన్నా— వేసి వెయ్యమంటూ వుండేదాన్ని" అనేసి లేచి గదిలో అల్లుడేంచేస్తున్నాడో చూడ్డానికి బయలుదేరింది.

అతడు రణపెంకి—సిగరెట్టు పీలుస్తూ ఏదో చెత్తాకానీ నవల పుటలు తిరిగేస్తున్నాడు చదవటం మాత్రంలేదు అంతమట్టుకు సత్యం. అత్తగారు గొంతు కుంచించి రాజీధోరణిలో, "నాయనా దానికి కాళ్ళు లాక్కొస్తున్నాయట, పసిపిల్ల.. వాక్యం పూర్తిగాకుండానే "ఐతే డాక్టరుతో చెప్పి పిలుచుగొస్తా నుండండి" అంటూ లేవబోయాడు. శివరామారావు దగ్గిర మాత్రం సత్యభామా విధేయుడివద్ద నున్నన్ని నక్కజిత్తులున్నై.

అవిడ రెండుచేతులు పట్టుకుని 'నల్లివలన మంచానికి దెబ్బలు. దాని కాకలి అవుతుందట, నువ్వు తింటేగాని తినదు. లేచి కాళ్ళుకడుక్కో నాయనా.' అంది బహు నమ్రతగా.

"నేను కడుక్కోటాని క్షేమిలెండి. దానికి ముందు అన్నంబెట్టి శోషరాకుండా చూడండి. పిల్లి బ్రహ్మహత్య- మీఅమ్మాయి మీమాట వినకపోతే మామాట వింటుందా?"

ఈముక్క అంటూండగా చురకల్లే తగిలింది ఆవిడకు. తెప్పరిలుకొంటూ "మా అమ్మాయి ఎట్లా నాయనా అది ఏనాడో పీకాళ్ళుకడిగి నెత్తిని జల్లుకున్న నాడే మీసొత్తయి పోయిందిగా," అని సన్నాయి నొక్కులు నొక్కి వదిలింది.

శివరామారావు కోడెత్రాచులాబుస్సుమన్నాడు.

"అది మాసొత్తే ఐతే మాకి దారికడ్డంగా పడుకోవటాలు తలుపులకు గొళ్లాలు యీ అవస్థలన్నీ ఏమిటండీ?" తిన్నగా సూటిగా సమస్యా పరిష్కారయత్నాలన్నీ ఛేదిస్తూ విడదీసి అడిగాడు.

ఆవిడ సమాధానందొరక్క కలవరపడుతూండగానే "ఏదీ మావగారొస్తారు. బట్టలు ఇస్త్రారన్నారు. రాలేదే ఈ మాత్రం తెలుసుకోలేకపోనులెండి. ఇదేనా మీ యింటిమర్యాద?" నాలుగు మాటలూ కడిగేసాడు మళ్లీ లోపలుంచుగోకుండా. "నీకు తుర్రతనం మీరు పసివాళ్లు, ఇంకా నీకుతెలియదు నాయనా జీవితమంటే" అంటూ ప్రారంభించబోయింది పిల్లకాకికేంతెలుసు ఉండేలుదెబ్బ అన్నధోరణిలో.

ఏమీ మాట్లాడకుండా శివరామరావు హోల్డాలు చేతోపుచ్చుగుని దాన్ని బరబరా యీడ్చి సుగుణ ట్రంకు పెట్టమీద పడేసి వీధిలో కెళ్లాడు జట్కా పిల్చుగురావటానికి,

కాళ్ళాడ్డంలేదు ఆవిడ గజగజ లాడిపోతుంది. ఇరుగూ పొరుగూవున్నా ఎవరుమటుకు వచ్చి ఏంచెయ్యగల్రు.

## 6

ఓచిన్నపాకలో అరమైలు దూరాన్న మనోవర్తి గింజలు కాచుగుని త్రాగుతూ ఒహరి జోలీ శొంటీలేకుండా విశ్రాంతగా కాలాన్ని వెళ్ళబుచ్చే ఓబోడి మేనత్త ఒకామెవుంది సుగుణకు. ఆవిడ వీళ్లింటి కెప్పుడూరాదు. స్వేచ్ఛాజీవి స్వతంత్రంగా తనబ్రతుకు ఒహరికి భారంగాకుండా వెళ్ళబెడుతోంది రోజుల్ని. అనోటా ఆనోటా శివరామరావు తొందర పడ్తున్నాడని విని గుండెలు గొట్టుకుంటూ మట మటలాడే ఎండలో వచ్చి పడింది. ప్రాణం వుండబట్టక. ఎంతైనా ప్రేగు సంబంధంగా మరి, ఆవిడ డేవిడ్ కాపర్ ఫీల్డ్‌లో డికెన్స్ సృష్టించిన "ఆంట్ బెట్సీ" తరహామనిషి, వస్తూదారిలోనే ఎదురుపడ్డ శివరామరావును పల్కరించింది "అంతా కులాసా. ఎప్పుడొచ్చావు? పదిరోజులుండు నాయనా!" అంటూ.

"ఒకరోజుతోనే కడుపు నిండిందండీ" అందామనుకొన్నాడు. అనలేదు. అనకుండా "పనిమీద

వెళ్తున్నాను. ఇప్పుడే వస్తానండీ" అని దూసుకున్నాడు.

ఆవిడ మెట్లు ఎక్కుతునే "సుగుణా" అని పిలిచింది. "రండివదినా" అంటూ శోకంమూర్తీభవించిన ఆకారంతో వచ్చి తలుపుతీసింది సుగుణ తల్లి.

"ఛా అదేమిటమ్మా శుభ మల్లె పండగపూటా యిప్పుడే మొచ్చిందనీ ఉండదా మీకెందుకు?" అంటూ సుగుణను బలవంతాన తీసుకెళ్లి అన్నం తినిపించి ఒకప్రక్కన నీళ్ళకాగు దొడ్లోపొయ్యి మీద పడేసి వదినగార్ని కుంకుడుకాయలు కొట్టమంది.

శివరామారావు వీధిగుమ్మంలో జట్కానాపు చేసి రంగంలో కురికాడు చివరి అంకంలో పాత్రను సమర్థతతో నిర్వహించుకురావాలిగా మరి

అనుకున్నట్టుగా లేదు వాతావరణం ఇల్లంతా చక్కగా ప్రశాంతంగా వానవెలిసి ఎండకాసిన సాయంత్రంలా వుంది.

సుగుణ మేనత్త శివరామారావు కాళ్ళకు నీళ్లిప్పించి వీధిగుమ్మంలో నిల్చున్న బండి వాడు మళ్లీ తిట్టకుండా వాడిచేతిలో ఓ అణా పారేసి "నువ్వెళ్లు నాయనా! ముందు" అని వాడ్నిసాగనంపి "యీ బండివాళ్లోళ్ళమ్మా పిలవకుండా తయారవుతారు ఎదురుగా" అని తప్పంతా బండి వాడిదైనట్టూ అక్కడికి శివరామారావే మంచి వాడైనట్టు తేల్చింది.

"నేను అర్జంటుగా వెళ్లిపోవాలండీ . ." అన్నాడు పౌరుషంగా, రోషంగా.

"కోపం తెచ్చుకోకు నాన్నా రేపు నీకూడా ఆడపిల్లలు కలక్కపోరు" అంది ఆవిడ నిదానంగా.

"మీరెట్లా అనటం వ్యర్థం ఇంకెవాలు నేను ఎట్లాగూ వెళ్ళదలిచాను వెళ్ళిపోతాను" అని కత్తి లాంటినేసాడు.

ఆవిడ చిరునవ్వు నవ్వి "నాయనా నేనీముసలి చేత్తో నేపరాయి అన్నభేదం లేకుండా ఎంతమందో సుగుణలాంటి పిల్లలకు పెద్దజడలు వేసి పూలు గుచ్చి అలంకరించి పంపాను. పంపినప్పుడల్లా ప్రతి ఆడపిల్లకూ జాగ్రతసుమా! యీ జడతో నువ్వు విసురుగా ఆ పిల్లవాడ్ని కొట్టావు చెంపలు కందిపోగలవు అంటు బుజ్జగించాను. నేటి కాలానికి వ్యర్థంగా నీ ప్రయాణాన్ని ఆపుతున్నానంటున్నావు. నీ కన్నా లక్ష తొందరైన అర్జంటు పనులమీద చెప్పులో కాళ్లు పెట్టుకొని అలిగిన అల్లుళ్ళు ఎంతమంది నా చెప్పినమాట వినలేదు మా బంగారు తండ్రి నువ్వుమటుకు ఎందుకు వినవు?' అని ముందర కాళ్లకు బంధం చేసింది. శివరామారావు "సుగుణా!" అని పిలుద్దామనుకున్నాడు. ఏదో క్రొత్తరకపు సిగ్గు తెర అతని ముఖాన్ని చుట్టేసింది సిగ్గులో ముఖం ఎర్రబడ్డది కూడా "సుగుణఏదీ?" అందామనుకున్నాడు—సిగ్గుతెర గొంతును చుట్టేసింది.

"అదిదొడ్లో తలంటోసుకుంటోంది నాయనా" అంది ఆవిడే అడక్కుండా,

## 7

ఏదైనా తెగేదాకా లాక్కూడదనే ధోరణిలో వాడు—శివరామారావు అందుకని కొంచెం తగ్గాడు పైదీగాక ఆవిడ సుగుణ మేనత్త ఎక్కడ్నుంచి వచ్చిందో మలయానిలాన్ని వెంటబెట్టుకొచ్చింది సుడిగాలిరేగి పరవళ్ళు త్రొక్కుతూన్న చోటుకి.

ఏకాబు రందిందో బ్రతుకు జీవుడా అంటూ మావగారు యింటికొచ్చాడు సాయంత్రానికి. వస్తూ ఆదారిని బ్లాక్ మార్కెట్‌లో రెండుతెల్లచీరలూ రెండు మిల్లు పంచెల చాపులూ తెచ్చి పడేసాడు,

శివరామారావు ఇది కూడదని ఎంత గింజుకున్నా అతనిచేత మెడవంచి తలంటు పోసుగోవడాని కొప్పించింది మొత్తానికి అసాధ్యురాలు.

ఈ మార్పులన్నిటికీ తలొగ్గుతూ శివరామారావు యిలా వ్యాఖ్యానించుకున్నాడు,

"ఈ సృష్టిలో ఏ రంగంలోనైనా ఒక మూతా వారు విభేదాల్నీ వైషమ్యాల్నీ అక్కసుల్నీ పెంచి వాటి నాధారంగా చేసుకొని పేచీలు వైరాలు తగూలు యుద్ధాల్నీ కొనసాగింప దల్చితే ఎప్పుడూ కొందరు సుస్థిరమైన శుభప్రదమైన శాంతిని నెల కొల్పటంకోసం తాము తమకున్న హద్దులు అడ్డ గోడలనుకూడా త్రెంచుకొని వురుకు తూంటారు" అని

# 8

సాయంత్రం పడగానే కత్తితో కోసినా తెగని జున్నులాంటి గడ్డ పెరుగుతో అల్లుడికి భోజనం పెట్టింది.

ఎందుకైనా మంచిదని కూతురుకి సాకోసింది. పెరుగులో కార్యంగాని పిల్లలకు వాతం చేసే దోషం వున్నట్లు ఆవిడ కెక్కడో వినికిడి,

అంతవరకూ సుగుణ తుపాకీ గుండుకి దొర క్కుండా తప్పించుకు తిరుగుతోంది.

"ఏమి యీ పిల్ల యింతసిగ్గు నటిస యి స్తోంది," అనుకున్నాడు కథానాయకుడు.

చివరకు ఆ అమ్మాయి శివరామారావు కళ్ళు చెదర గొట్టింది నవవసంత లక్ష్మిలా టింగురంగా మని ముస్తాబై వచ్చి వస్తూ ఓపూలచెండు తెచ్చి అతడి వొళ్ళోకి గిరాటువేసి వెళ్ళి వెనక్కి తిరిగి అతని మోహాళ్ళ దగ్గర నుంచుంది

శివరామారావు ఆ చెండును మెల్లగా ఆ పిల్ల తలలో వుంచి ఆమె సర్దుకొనబోతూ వుండగా రెండు చేతులతో వెనక్కులాగి మళ్ళీ గిరుక్కున త్రిప్పి రెండు చెక్కిళమీదా బలంగా ముద్దుపెట్టు కొన బోయాడు.

సుగుణ వారించి దూరంగా నిలుచుంది.

అత్తగారు బయట గొళ్ళెంపెడ్తూ "నిన్ను మొన్న లోపలుంచి గడియవేసి నీకు కోసం తెప్పించాను ఈనాళ శుభ మల్లేపండగ పూటా నిన్నూ దాన్నీ వుంచి లోపల గొళ్ళెం వేస్తున్నాను ఇది మా వంశమర్యాద" అని నలుగు ముక్క లూ మళ్ళీ వప్పగించింది.

సుగుణ క్షీరసాగర మధనావిర్భూత శశికళా కౌస్తుభ రత్నమాలక్ష్మి,అమృతకలశమా అవియో చిస్తున్నాడు అరిచేతిలో మిఠాయి వుంచుకుని అటూ యిటూ దిక్కులు చూసే చిన్న పిల్లవాడి మాదిరి

బయట దూరంగా గాలిలో కలసివస్తోంది గ్రామఫోను పాట ఎక్కడ్నుంచో, "దిల్ కెలగానా కోయీ దిల్లగీ - కోయీ దిల్లగీ -" అని దశదిశ లా మార్మోగుతూ.

సుగుణమే నత్త ఆదబడుచు హోదాలో ఓ సుభాషితం విసిరిమరీ వెళ్ళింది యిహ నేనెందు కిక్కడంటూ అదే సుభాషితం ఆవాతావరణంలో యింకా కొట్టుకుంటోంది గిలిగిలా - "ఎప్పటి కెయ్యది ప్రస్తుత మప్పటికా మాటలాడి యన్యుల మనముల్ నొప్పింపక తా నొవ్వక.. " ఇది యిట్లా వుండగా తన్ను చేంపట్టాన్న యిల్లాలిని "ఇదెందుకు ? అల్లాగుమ్మాని కడ్డంగా వేసుగో రాదుటే మొన్నటికి మల్లే" అంటూ ఎత్తిపొడి చాడు భర్త యుక్తిగా చమత్కృతిగా

లోపల సుగుణ భర్త బాహుబంధంలో చిక్కి అంతర్యంలో యిలా అనుకోసాగింది. "ఇహ నేనూ బావా ఉత్తరాలు వ్రాసుగో నక్కర్లేదు" అని, పైకి 'ఏంబావా మనం ఉత్తరాలు రాసుకో నక్కర్లేదు కదూ?' అంది మెల్లగా.

"ఊ - "అని చేత్తో తలకాయను గుండెలక దుముకున్నాడు, అప్పటి యిండియన్ స్టాండర్డు టైము పదకొండూ పదకొండు నిమిషాలు అంతే —

